www.aksharadarbar.com
బుధవారం 13, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :39 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

# బీజేపీ సెకండ్ లిస్ట్ విడుదల

- తెలంగాణలో ఆరుగురికి చోటు
- మహబూబాబాద్ ఎంపీగా సీతారాంనాయక్

అక్షర దర్బార్, హైదరాబాద్ : బీజేపీ ఎంపీ అభ్యర్థులకు సంబంధించి సెకండ్ లిస్ట్ విడుదల చేసింది. తెలంగాణ లో ఆరుగురి పేర్లను ప్రకటించింది. తెలంగాణలో 17 స్థానాలు ఉండగా.. మొదటి లిస్టులో తొమ్మిది మందిని ప్రకటించింది. తాజాగా ఆరుగురిని ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగులో ఉంచింది. నల్లగొండ శానంపుడి సైదిరెడ్డి, పెద్దపల్లి గోమాస శ్రీనివాస్, మహబూబ్ నగర్ డీకే అరుణ, ఆదిలాబాద్ గోడం నగేశ్, మెదక్ రఘునందన్రావు, మహబూబాబాద్ సీతారాం నాయక్ ను ప్రకటించింది.

# హైడ్రామా..!

## అరూరి పార్టీ మార్పుపై దాగుడుమూతలు

రాష్ట్రంలో రోజురోజుకూ లోక్ సభ ఎన్నికల వేడి రాజుకుంటోంది.. రాష్ట్ర వ్యాప్తంగా ఊహకందని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. హన్మకొండలో బుధవారం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. అరూరి పార్టీ మార్పుపై ఎటూ తేల్చుకోకపోవడం గందరగోళానికి దారి తీసింది. మొదట బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్న అరూరి రమేష్.. విషయం బీఆర్ఎస్ హైకమాండ్ దృష్టికెళ్లడం, వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తామని కేటీఆర్ హామీ ఇవ్వడంతో అరూరి మనసు మార్చుకున్నారు.. కానీ ఇంతలోనే యూటర్న్ తీసుకుని మంగళవారం బీజేపీ అగ్రనేత అమిత్ షాతో అరూరి భేటీ అయ్యారు. దీంతో బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో బుధవారం హనుమకొండలో గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు మీడియా సమావేశానికి అరూరి రమేశ్ సిద్ధమవుతున్న క్రమంలో ఊహించని ట్విస్ట్ చోటు చేసుకున్నది. సడన్ గా బీఆర్ఎస్ నేతలు ఎంట్రీ ఇచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరికొందరు బీఆర్ఎస్ నేతలు అక్కడికి చేరుకుని, అరూరిని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. ఆయనను వెంటబెట్టుకుని హైదరాబాద్ బయల్దేరారు. ఈ క్రమంలో పెంబర్తి వద్ద బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నప్పటికీ వారిని ఛేదించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడ అరూరితోపాటు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఆ పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సమావేశమయ్యారు. అనంతరం పార్టీ మారడం లేదని అరూరి ప్రకటించారు.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

- బీఆర్ఎస్ లో కొనసాగుతానని ఒకసారి...
- లేదు.. లేదు బీజేపీలోకని మరోసారి..
- రోజుకోరకంగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఎపిసోడ్..
- బీఆర్ఎస్ గుడ్ బై చెప్పేందుకు ప్రెస్ మీట్
- అంతలోనే ఊహించని ట్విస్ట్
- బీఆర్ఎస్ నేతల రంగప్రవేశం
- హైదరాబాదుకు తరలించేందుకు యత్నం
- అడ్డుకున్న అరూరి అనుచరులు..
- పెంబర్తి వద్ద బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట
- రమేష్ ను వాహనం నుంచి బయటకు లాగిన బీజేపీ కార్యకర్తలు..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో మాట్లాడించిన కమలం నేతలు..
- అనంతరం హైదరాబాదులోని కేసీఆర్ నివాసానికి అరూరి..

# భర్తను కడ తేర్చిన భార్య

- హత్యకు రూ.లక్ష చెల్లింపునకు డీల్
- మృతుడు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి
- కొమటిపల్లి శివారులో మర్డర్
- నలుగురు మైనర్లు సహా తొమ్మిది మంది అరెస్ట్

4

# ఆపరేషన్ రజనీరెడ్డి!

- తహసీల్దార్ అక్రమాస్తుల చిట్టాను సేకరించిన ఏసీబీ
- బృందాలుగా ఏర్పడి ఆమె ఇల్లు, బంధువుల ఇళ్లలో సోదాలు
- బయటపడుతున్న ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు
- రియల్టర్ల ద్వారా అక్రమ ఆస్తులను కూడబెట్టినట్లు వెల్లడి
- ఏసీబీ అధికారుల చేతికి రూ.కోట్ల డాక్యుమెంట్లు
- ప్రమాదానికి గురైన ఏసీబీ బృందం వెహికిల్, పలువురికి గాయాలు

వివరాలు 4వ పేజీలో..

బీఆర్ ఎస్ అభ్యర్థిగా

# కడియం కావ్య

## వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి..

అక్షర దర్బార్, వరంగల్ : వరంగల్ పార్లమెంట్ స్థానంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు బీఆర్ఎస్ అధిష్ఠానం మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ప్రకటించింది. ఈ స్థానం ఎవరికి దక్కుతుందోనని కొద్ది రోజులుగా చర్చ నడుస్తోంది. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరికి కేటాయిస్తారని, కడియ కావ్యకు అని ఊగిసలాట సాగింది. ఈ క్రమంలో ఎన్నో ట్విస్టులు, పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరికి కడియం కావ్యకు కేటాయించడంతో బీఆర్ఎస్ పరిణామాలకు ఫుల్ స్టాప్ పడినట్లైంది.